01ATP10FFF.qxd:01ATP10FFF.qxd 01/01/01 6:57 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 11 ఆగస్టు 2022 పేజీలు : 04

ముద్దలాపురం సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

- 6వేల మంది రైతులకు లబ్ది చేకూర్చనున్న ప్రాసెసింగ్ యూనిట్

ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

మహిళా రైతులే డైరెక్టర్లుగా వ్యవహరించే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అయిన ముద్దలాపురం సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం ముద్దలాపురంలో ఏర్పాటు చేసిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నేడు ప్రారంభించిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి ఊతం అందించనుందన్నారు. జిల్లాలోని యువతకు , ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు రైతుల పంటలకు విలువ జోడించే సంస్థగా సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ పనిచేయనుందన్నారు. ఈ సందర్భంగా ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు సహకారాలు అందించిన వాల్‌మార్ట్ ఫౌండేషన్, ఇక్రిశాట్, యాక్సియన్ ప్రటెర్నా ఎకాలజీ సెంటర్లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. ప్రాసెసింగ్ యూనిట్ సన్నకారు రైతులను వ్యాపార వేత్తలుగా మార్చి వారి ఉత్పత్తులకు మంచి ధర అందించనుందన్నారు. వాల్ మార్ట్ ఫౌండేషన్, ఇక్రిశాట్ సంస్థల సహకారంతో నిర్మించిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 6వేలమందిరైతులకు లబ్ది చేకూరనుందన్నారు. సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మహిళల నేతృత్వంలో నడిచే రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తుంది. వేరుశనగ, చిరు ధాన్యాలతో పలు రెడీ టు ఈట్, రెడిటు కుక్ ఉత్పత్తులను ప్రాసెసింగ్ యూనిట్‌లో తయారు చేయనున్నారు. ఈ ఉత్పత్తులకు ఫ్లిప్‌కార్ట్ సంస్థ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుంది. 8 మండలాలకు చెందిన 9 ఎఫ్‌పిఓ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు) సంస్థ నిర్వహణలో భాగం కానున్నాయి. ఈకార్యక్రమంలో వాల్‌మార్ట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, సీఓఓ జూలీగెర్కి, ఫ్లిప్‌కార్ట్ చీఫ్ కార్పోరేట్ ఎఫైర్స్ రజ్నీశ్‌కుమార్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూస్, యాక్సెస్ ప్రటెర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆ వీడియో ఒరిజినల్‌ది కాదు

- మార్పింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండవచ్చు
- ఐటిడిపి అఫిషియల్ వాట్సాప్ గ్రూప్ నుంచి ఆ వీడియో పోస్టు చేశారు
- జిల్లా ఎస్పీ పక్కీరప్ప వెల్లడి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించి సోషియల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో ఒరిజినల్‌ది కాదని, మార్పింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండవచ్చని అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అనుమానం వ్యక్తం చేశారు. తమకు లభించిన సమాచారం మేరకు సోషియల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియో మొట్టమొదటి సారిగా ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూపులో ఈ నెల 4వ తేది రాత్రి 2.07 నిమిషాలకు +447443703968 అనే నెంబర్ నుంచి తొలిసారిగా ఆ వీడియోను పోస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ వీడియోకు సంబంధించి బాధితులు ఎవరూ ఎటువంటి ఫిర్యాదు చేయలేదన్నారు. బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా మార్పింగ్ చేసి వీడియోలను సోషియల్ మీడియాలో వైరల్ చేసినట్లు ఎంపి అభిమాని అయిన కొనతానపల్లి వెంకటేశ్వరరావు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 4వ తేదిన ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు 185/2022 సెక్షన్ 67ఎ, 66ఇ, ఆఫ్ ఐటి యాక్ట్ సెక్షన్ 292, 509 ఆఫ్ ఐపిసి కింద కేసు నమోదు చేశామన్నారు. ఇంత వరకు లభించిన సమాచారం మేరకు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో మొట్టమొదటి సారిగా ఐటిడిపి అఫియల్ అనే వాట్సాప్ గ్రూప్ నుంచి పోస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వీడియో పోస్టుచేసిన కొన్ని క్షణాల ముందు ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూప్‌లో ముందు పేర్కొన్న నెంబర్‌కు యాడ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఆ నెంబర్ యునైటెడ్ కింగ్‌డం వొడాఫోన్‌కు సంబంధించినదిగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. తదుపరి దర్యాప్తులో భాగంగా సోషియల్ మీడియాలో తొలిసారిగా వీడియో పోస్టు చేసిన సదరు నెంబరు ఇంటర్నేషనల్ నెంబర్‌కావడం వల్ల ఆ నెంబర్‌కు సంబంధించిన వ్యక్తి వివరాలు సేకరించే పనిలో దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఒరిజినల్ కాదని ఎస్పీ స్పష్టం చేశారు. ఓ వ్యక్తి రికార్డు చేసిన వీడియోను ఇంకొకరికి పంపించి ఆ వ్యక్తి తన మొబైల్‌లో చూస్తున్నప్పుడు మరో వ్యక్తి ఆయన మొబైల్‌ఫోన్‌లోని వీడియోను చిత్రీకరించి ఆ వీడియోను వైరల్ చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ వీడియో సోషియల్ మీడియాలో పలు సార్లు ఫార్వర్డ్ చేయడం, రీ పోస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. చాలా సార్లు ఈ వీడియోను ఫార్వర్డ్, రీ పోస్టు చేయడం వల్ల ఒరిజినల్ అనినిర్ధారించలేక పోతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు.

10వ తరగతి ఫలితాలే కొలమానం

- కూడేరు జడ్పి హై స్కూల్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతపురం (కలెక్టరేట్), ఆగస్టు 10 ప్రభాతవార్త

ఏ పాఠశాలకైనా 10వ తరగతి ఫలితాలను ప్రజలు కొలమానంగా భావిస్తారని, ప్రభుత్వ పాఠశాలలు సైతం పదవ తరగతిలో మెరుగైన ఫలితాలుసాధించి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కూడేరు జడ్పి ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఆరు, 10వ తరగతులను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఆమె మాట్లాడుతూ.. పదిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కరోనా నేర్పిన పాఠాల నుంచి ఉపాధ్యాయులు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్న విద్యా దీవెనకిట్లు, పాఠ్యపుస్తకాలలో ఇంకా అందని వస్తువుల గురించి ఆరాతీశారు. విద్యా దీవెన కిట్లు పొందిన విద్యార్థులతో బయోమెట్రిక్ దృవీకరణ పూర్తి చేయాలన్నారు. పాఠశాల తనిఖీ అనంతరం స్థానిక సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కూడేరు మండల పర్యటనలో తహశీల్దారు మధుసూధన్, ఎంపిడిఓ పిఎంకె బాషా తదితరులు పాల్గొన్నారు.

భోజనాన్ని రుచి చూస్తున్న కలెక్టర్

స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చిత్రంలో ఎస్పి, అడిషనల్ఎస్పి, డిఆర్ఓ, ఆర్‌డిఓ తదితరులు

సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 10, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం ప్రప్రథమంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నిర్వహించతలపెట్టిన 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, అడిషనల్ ఎస్పి రామకృష్ణప్రసాద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఓ భాగ్యరేఖ సంబంధిత అధికారులతో ఈనెల 15న నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపైసమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ వేడుకల్లో జెండా వందనానికి వేదికను అందంగా అలంకరించాలని, పెరేడ్ మైదానం చుట్టు ప్రక్కల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, ఉత్సవాలకు హాజరయ్యేప్రజల కోసం త్రాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలని పోలీసు, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. దేశమంతటా ఈ యేడాది స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందునఅందుకు తగ్గట్టు వినూత్నంగా ఆలోచించి వైవిధ్యంగా శకటాలను రూపొందించాలని, పథకాలన్నీ స్పష్టంగా చూడగానే అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ లోగోలను శకటాలపై తప్పనిసరిగా ప్రదర్శించాలని, ఫోటో ప్రదర్శనలో వినియోగించాలన్నారు. ఉదయం పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, డిఇఓను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ శాఖను మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, డిఎంఅండ్‌హెచ్‌ఓ, డిసిహెచ్‌ఓలను ఆదేశించారు. వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. సుమారు వెయ్యిమంది ఈ వేడుకలు హాజరు కానున్నారని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సక్రమంగా మీకు కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి జాతీయ జెండా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అవినీతి ఊబిలో ఉపాధి హామీ పథకం

- అధికారుల నుండి సిబ్బంది వరకు వాటాలు
- కూలీలతో బిల్లుకు రూ.200 వసూలు, ఉపాధి పనికి రాని వారికి సైతం మస్టర్ వేస్తూ సగం బిల్లు వసూలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు
- ఫీల్డ్ అసిస్టెంట్‌కు నెలకు రూ.3 నుండి 5 లక్షల వరకు ఆదాయం

ఉపాధి పనులు చేస్తున్న దృశ్యం

మస్టర్ వేస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలో ఉపాధి హామి పథకం అవినీతి ఊబిలో కూరుకపోయింది. అధికారుల నుండి సిబ్బంది వరకు అందించకాడికి దోచుకుంటున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులకు హాజరు కాని వారికి మస్టర్ వేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లు సగం సగం కూలి పంచుకుంటున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఉపాధి హామి పథకం అవినీతిమయమైందని మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మండలంలో 20 పంచాయతీలు వుండగా 36 గ్రామాలున్నాయి. వాటిలో 290 మంది ఉపాధి హామి శ్రమశక్తి సంఘాలున్నాయి. మండల వ్యాప్తంగా దాదాపు 12 వేల మంది ఉపాధి కూలీలు వున్నారు. ఉపాధి హామి అవినీతి మ యం కావడంతో ఫీల్డ్ అసిస్టెంట్లకు కాసుల పంట పండుతోంది. నెలకు 3 నుండి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం వుస్తుండడంతో గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌పోస్టులకు పోటీతత్వం ఏర్పడింది. దీంతో పెద్ద గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ వాడు వుండాలంటే మావాడు వుండాలంటూ గ్రామస్థాయి నాయకులు తన్నుకుచచ్చే పరిస్థితి నెలకొంది. అధికారులు సర్దిచెబుతూ ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్న చోట రెండుగా విభజించి ఇద్దరికి ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని పెద్దపప్పూరు, నరసాపురం, తురకపల్లి గ్రామాల్లో ఇద్దరిద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తుండగా మరికొన్ని గ్రామాల్లో ఇదే తంతు సాగించడానికి నాయకులు అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. అధికారులకు పెద్దఎత్తున చేతులు తడుపుతూ ఉండడంతో అధికారులు సైతం అవినీతికి పాల్పడుతున్నారన్న అభియోగాలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఉపాధి పనులు చేయకపోయినా పాత పనులు చూపిస్తూ బిల్లులు చేస్తున్నారు. ఇందులో టెక్నికల్ అసిస్టెంట్‌ల పాత్ర కీలంగా వుందని కొందమంది ఉపాధి కూలీలు చెబుతున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు చేయకపోయినా కొంత మంది కూలీలు మస్టర్ వేయించుకుని సొంత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. మరికొందరు ఇంటి వద్దనే వుంటూ మస్టర్ వేయించుకుని బిల్లులు తీసుకుంటున్నారు. ఉపాధి పనుల వద్దకు వచ్చి పనులు చేయని వారితో బిల్లుకు 200 ఇంటి వద్ద వున్న వారితో సగం కూలీ డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్లు వసూలు చేసు కుంటున్నారు. వసూలు చేసిన మొత్తం ఉపాధి సిబ్బందితో పాటు అధికారులు కూడా ఇవాల్సి వుందని కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు బహిరంగంగానే చెబు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉపాధి హామి పనులపూ దృష్టి సారించి నిజమైన ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎంపి గోరంట్ల మాధవ్ వ్యవహారంలో ప్రభుత్వ తీరు అనుమానాలకు తావిస్తోంది

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. సంఘటన జరిగి ఆ వీడియో బహిర్గతం అయిన వెంటనే అతనిపైన కఠిన చర్యలు ఉంటాయని లీగల్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం. తర్వాత అదేమంత ముఖ్యవిషయం కాదని సజ్జల రామకృష్ణారెడ్డి దాన్ని దాటవేశారు. హోమంత్రి అయితే అన్ని కోణాల్లో పరిశీలన చేస్తున్నామని, ఫోరెన్సిక్ నివేదిక రావాల్సి ఉందని చెప్పడం జరిగింది. తీరా ఈ రోజు అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప

ప్రెస్ మీట్ చూస్తే సత్యాన్ని ప్రభుత్వమే సమాధి చేయడానికి పూనుకున్నట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. ఎవరో వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారంటా..అతని ఫిర్యాదు మేరకు పరిశీలన చేస్తే అది ఒరిజినల్ వీడియో దొరకలేదట, మార్పింగ్‌కు, ఎడిటింగ్‌కు అవకాశం ఉందని వీళ్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జుబుక్సాకరమైన వీడియో దృశ్యం ఒక పార్లమెంట్‌కు సంబంధించి బయటకి వస్తే వెంటనే అతన్ని సస్పెండ్ చేసి ఫోరెన్సిక్ నివేదిక వెంటనే తెప్పించి అతనిపైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం మీన మేశాలు లెక్కిస్తోంది. ఢిల్లీ స్థాయిలో తెలుగు వారి పరువు తీసిన గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంలో ముఖ్యమంత్రి దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారంటే వీళ్లకి ఎంత వక్రబుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. అలాగే ఏమి చేసినా చర్యలు ఉండవు వైసీపీలో ఎంత అసహ్య కరమైన వీడియోలు వచ్చినా మీకు ఏమీ కాదనే ఒక భరసా ఆ పార్టీ నాయకులకు ఇచ్చినట్లు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే అతనితో రాజీనామా చేయించి ఉంటే, అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కొంతలో కొంత వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి ఉండేవారు. దీన్ని కప్పిపుచ్చడానికి స్వయంగా ముఖ్యమంత్రి పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఈ కపట నాటకానికి తెరదీశారు. దీన్ని అందరూ కూడా అసహించుకుంటున్నారు. నిజంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదుకదా.. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాల్లో కొనసాగే అర్హత కోల్పోయారు. ఆ వీడియోల ఉన్నది గోరట్ల మాధవ్ అవునా కాదా.. అతను చేసిన నగ్న ప్రదర్శన వాస్తవమా కాదా.. వీడియోలో ఇంకో వీడియో తీస్తే.. అతని జుగుప్సాకర వీడియో సభ్యసమాజం తలదించుకునేలా ఉందా లేదా ఎందుకు మీరు చర్యలు తీసుకోవడం లేదని నేను అడుగుతున్నా, కచ్చితంగా దీనిపై తెలుగు దేశం ప్రభుత్వం పోరాడుతుంది. ఈ వైసీపీ కీచక పార్టీని భూ స్థాపితం చేసే వరకు కూడా విశ్రమించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా స్పష్టంగా ప్రకటిస్తున్నా నన్నారు.

వైభవంగా శ్రీ సంజప్పతాత బ్రహ్మరథోత్సవం

-పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనం

భక్తజన సందోహం మధ్య కొనసాగుతున్న శ్రీ సంజప్పతాత రథోత్సవం,(ఇన్‌సెట్‌లో) శ్రీ సంజప్పతాత మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని మోపిడి గ్రామంలో వెలసిన శ్రీ సంజప్పతాత బ్రహ్మరథోత్సవం స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత శ్రీ సంజప్పతాత ఆలయంతోపాటు రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని లాగారు. దీంతో భక్తులు రథంపై అరటిపండ్లు, చీనీకాయలు విసిరి తమ భక్తిప్రవర్తలను చాటుకున్నారు. ఉదయం సుప్రభాతం మోదలు గణపతి, నవగ్రహ పూజలు, కలశస్థాపన అనంతరం శ్రీ సంజప్పతాత విగ్రహానికి పంచామృతాభిషేకం, ఉచిత సామూహిక వివాహాలు, మడుగుతేరు జరుగగా మధ్యాన్నం నుండి అన్నదాన కార్యక్రమం కొనసాగింది. మోపిడి గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా భక్తులు రథోత్సవ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. గురువారం ఉదయం 9 గంటల నుండి రాతిదూలాన్ని ఎద్దుల లాగుడు పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు మోదటి బహుమతిగా 20వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 15వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 10వేల రూపాయలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దప్ప, ఆలయ కమిటీ సభ్యులు నెట్టం ధనుంజయ, ఎర్రిస్వామి, రాజ్‌కుమార్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది..!

-'యువ సంఘర్షణ యాత్ర'లో బీజేపీ, బీజేవైఎం నాయకులు

యువ సంఘర్షణ యాత్ర బైక్ ర్యాలీలో పాల్గొన్న బీజేవైఎం, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ప్రతినిత్యం ఏదో ఒక చోట మహిళలపై దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కునిగిరి నీలకంఠ, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి వాపోయారు. బీజేవైఎం ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుండి చేపట్టిన 'యువ సంఘర్షణ యాత్ర' గురువారం మధ్యాన్నం కణేకల్లు నుండి ఉరవకొండకు చేరుకొంది. స్థానిక కణేకల్లు బైపాస్ నుండి పట్టణ ప్రధాన వీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అయితే వారి గోడు ఈ ప్రభుత్వానికి పట్టడంలేదని వాపోయారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలేదని దీంతో యువత ఉద్యోగ, ఉపాధి కోసం వలసపోతుందన్నారు. ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వందలు, వేలకోట్ల రూపాయలు అప్పులుచేసి ఉచిత పథకాలకు మళ్లిస్తుండగా అభివృద్ధి మాత్రం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నాయకులు నిరంజన్‌గుప్త, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, నాయకుడు బాలకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు సి.వన్నప్ప, కార్యదర్శి ధనుంజయ అచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదినేని లక్ష్మినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు అమర్‌నాథ్, నాయకులు మాలపాటి హరి, క్రిష్ణ, జెట్టి గోపాల్, శ్రీనివాసులు, అమరేష్, క్రిష్టప్ప దేవేంద్ర, విజయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జై జవాన్..జై కిసాన్..మేరా భారత్ మహాన్

-లక్ష్మినరసింహా కాలనీలో ఆజాదీగా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కొనసాగిన ర్యాలీను ప్రారంభిస్తున్న సీఐ బి.శేఖర్

ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త : జై జవాన్..జై కిసాన్.. మేరా భారత్ మహాన్ అంటూ విద్యార్థులు నినదించారు. పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మినరసింహ కాలనీలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ జరుగగా రూరల్ సీఐ బి.శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములై దేశభక్తిని చాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు అల్తాఫ్, వెంకటరాముడు, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లు ప్రతులు దగ్ధం చేసిన రైతు సంఘం

-బిల్లు ఉపసంహరించుకోకపోతే ఉద్యమం చేస్తామని స్పష్టీకరణ

ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త

రాజ్యాంగానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రైవేటు సంస్థల చేతిలోకి విద్యుత్ పంపిణీను తీసుకొచ్చేలా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు పెట్టడం దారుణమంటూ విద్యుత్ సవరణ బిల్లు ప్రతులను రైతు సంఘం బుధవారం దగ్ధం చేసింది. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద బిల్లు ప్రతులను దగ్ధం చేసిన అనంతరం రైతు సంఘం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, ఓబులేష్, నాగరాజు, చంద్రశేఖర్ తదితరులు విలేఖరులతో మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టే ముందు రైతు సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు చేసి వ్యవసాయ రంగానికి ఎలాంటి మినహాయింపులు చేయలేదని వాపోయారు. బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే వ్యవసాయ రంగం పూర్తిగా నష్టపోతుందని వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ రద్దవ్వడమే కాకుండా పేదవర్గాలకు లభిస్తున్న రాయితీలు కోల్పోతారని, చిన్న పరిశ్రమలు కోలుకోలేని విధంగా మూతబడుతాయన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రైవేటు కంపెనీలు స్వాధీనం చేసుకొని ప్రజలపై భారాలు మోపుతారన్నారు. లక్షల కోట్ల రూపాయలు విలువైన విద్యుత్ రంగ ఆస్తులు ప్రైవేటు పరమవుతాయని ఏరకంగా చూసుకున్నా విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లుతో ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమం సందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.

ఉరవకొండలో విద్యుత్ సవరణ బిల్లు ప్రతులు దగ్ధం చేస్తున్న రైతు సంఘం నాయకులు

పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి యువతకు జాబ్‌క్యాలండర్ విడుదల చేయాలి

-గిట్టుబాటుకాని వ్యవసాయం చేస్తున్న రైతాంగాన్ని అదుకోవాలి

అంభేద్కర్ విగ్రహం వద్ద బిజెవైఎం నాయకులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 10 ప్రభాతవార్త : ప్రతిపక్షనేతగా వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి సుదీర్ఘంగా నిర్వహించిన పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చారని, అ హామీలను నెరవేర్చాలని, ప్రధానంగా యువముఖ్యమంత్రి వస్తే యువతకు ఉద్యోగాలు వస్తాయని కొండంత ఆశపెట్టుకుంటే జాబ్ క్యాలండర్ విడుదల చేయకుండా విద్యావంతులైన యువకుల ఆశలపై నీళ్లు చల్లారని, రైతు శ్రేయోరాజ్యం తెస్తామని గొప్పలు చెప్పుకున్న నేత అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని పండుగ చేస్తారనుకుంటే ఎంతో కష్టపడి పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయానికి రూ.3,500కోట్లతో స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్న హామీని మరచిపోయారని, దీంతో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరలు రాక రైతులు అవస్థలు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ యువ మొర్చా రాష్ట్ర అధ్యక్షులు పశువుల సునీల్, కళ్యాణదుర్గం ఇన్‌చార్జి, ముప్పూరి దేవరాజ్‌లు పేర్కొన్నారు. బిజెవైఎం అధ్వర్యంలో తిరుపతి నుండి చేపట్టిన యువమొర్చా సంఘర్షణ యాత్ర బుధవారం కళ్యాణదుర్గం చేరుకుంది. ఈ సందర్భంగా అంభేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ యువతకు 2లక్షల ఉద్యోగాల కల్పన నెరవేరలేదని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని, బాదితులకు న్యాయం చేయడంలో పోలీసులు నిజాయితీగా పనిచేయడం లేదని విమర్శించారు.అనంతరం రాయదుర్గంకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి ఆనంద్, జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డిసాయి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అజేష్‌యాదవ్,స్థానిక నాయకులు చక్కా సుబ్రమణ్యం, రామకృష్ణ, రామకృష్ణ, నరసింహమూర్తియాదవ్, భాస్కర్, రవి, గంగాధర్,అంజనేయులు, చక్రవర్తి, భోగి నంజుండరావు, మారెప్ప, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

వేపులపర్తిలో కుళాయిలు వేయించిన అధికారులు

కుళాయి వేస్తున్న దృశ్యం

వార్త ప్రభావం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 10 ప్రభాతవార్త : మండలంలోని వేపులపర్తి గ్రామంలో శ్రీరామిరెడ్డి తాగునీరు వృదాగా వెళ్తున్నాయని ప్రజలు వాపోతున్నా ప్రజలు అధికారులు పట్టించుకోవడం లేదన్నదానిపై బుధవారం తాగునీటివృదా అధికారులకు పట్టదా అన్న వార్త కథనంకు స్పందించిన అధికారులు భుదవారం వృదాగా వెళ్తున్న తాగునీటికి కుళాయిలు బిగించారు. అదిచూసిన ప్రజలు అధికారులు స్పందనకు ధన్యవాదాలు తెలిపారు

పాఠశాలల విలీనం రద్దు చేయాలని పోస్టు కార్డు ఉద్యమం-ఎపిటిఎఫ్

పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుడుతున్న ఎపిటిఎఫ్ నాయులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 10 ప్రభాతవార్త : పాఠశాలలను విలీన నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించి జిఒ 117ను వెంటనే ఉపసంహరించుకోవాలని, మాతృభాషలో విద్యాభ్యాసానికి కొనసాగించాలని, సిపిఎస్ రద్దు తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుగా పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేశ్ తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుడుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఎపిటిఎఫ్ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.వెంకటేశులు, బొమ్మయ్య, చెన్నకేశవ్, ఈరన్న, మంజునాథ్, సుజాత, సంగప్పశ్రీదేవి, అరు మండలాల నుండి వచ్చిన అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో మొహరం వేడుకలు

ఊరేగుతున్న స్వామివారు

బొమ్మనహాళ్, ఆగస్టు 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మొహరం వేడుకలు బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించుకున్నట్లు పీర్ల చావిడి ముజావర్లు తెలిపారు. గత 9 రోజుల నుంచి వివిధ కార్యక్రమాలు నిర్వహించిన చెక్కెర, బెల్లం, తూకాలు పక్కీర్లు పానకాలు, స్వామివారికి చెల్లించి భక్తుల మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి గృహంలో కందురు వండి స్వామివారి పేరున చదివింపులు నిర్వహించినట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పీర్లచావిడి నుంచి బయల్దేరిన పీర్ల దేవుళ్లు గ్రామపుర వీధుల గుండా కోలాటాలతో ఊరేగింపుగా సాయంత్రం 6 గంటలకు గ్రామం నుంచి జల్దికి బయల్దేరికి వెళ్లినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి మొహరం వేడుకలు తిలకించడానికి భక్తులు భారీగా వచ్చినట్లు వారు తెలిపారు.

ప్రశాంతంగా మొహరం వేడుకలు

పాతహాడగలిలో ప్రత్యేకాలంకరణలో కొలువుదీరిన పీర్లు

డి.హిరేహాళ్ ఆగస్టు 10 ప్రభాతవార్త : మండలంలో బుధవారం భక్తుల మధ్య మొహరం సంబరాలు ప్రశాంతంగ ముగిసాయి. మండలంలోని పాతహాడగలి, కూడ్లూరు, గొడిసెలపల్లి తదితర గ్రామాల్లో కొలవుదీరిన పీర్ల స్వాములకు భక్తులు పలురకాల కానుకలు అందించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పీర్ల స్వాములకు బెల్లం, చెక్కర చదివింపులు చేయించి ప్రసాదం భక్తులకు పంచారు. పీర్లు ఆయా గ్రామాల్లో ఊరేగింపు అనంతరం అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తుల మద్య నిమజ్జనంకు బయలుదేరి వెళ్ళాయి. రెండవ విడతలో ప్రారంభమైనమొహరం సంబరాలు అన్ని గ్రామాల్లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండ ఆయా గ్రామాల ప్రజలు భక్తులు ప్రశాంతంగా వేడుకలు జరుపుకుని పీర్ల నిమజ్జనం ఘనంగ ముగించారు. మొహరం వేడుకలు పురస్కరించుకుని డి.హిరేహాళ్ ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి ఎ.ఎస్.ఐ. రాంమోహన్ కానిస్టేబుళ్ళతో ఆయా గ్రామాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

నేడు గడపగడపకు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు

అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త : 11వ తేది గురువారం మండల కేంద్రమైన అగళి ఎంఎంపాళ్యం, రామాపురం గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పెరిగిన ఎరువుల ధరలు.. ఆందోళనలో రైతన్న

సాగు చేయడానికి ముందుకురాక బీడుగా మారిన భూములు

బొమ్మనహాళ్, ఆగస్టు 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని తుంగభద్ర హెచ్ఎల్‌సి ఆయకట్టు కింద పంట సాగు చేసిన రైతులకు రసాయనిక ఎరువుల, క్రిమి సంహారక మందుల ధరలు మండుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరానికి 50కెజిల కాంప్లెక్స్ సంచిపై 250 రూపాయలు పెరిగిన, డిఎపి సంచిపై 300 రూపాయలు, మూడు 17లపై 200 రూపాయలు, యూరియాపై 25 రూపాయలు పెరగడం దానికి తోడు ఒక ఎకరా మాగాని నాటు వేయడానికి గత సంవత్సరం 3500, ప్రస్తుతం 6000 రూపాయలు అయితేనే నాటు వేస్తామంటున్న గుత్తేదారులు. కూలీలు, నిత్యావసర ధరలు పెరగడానికి ప్రధాన కారణం, పెట్రోల్, డీజిల్ ధరలు కారణం అంటూ స్థానిక రైతులు అంటున్నారు. బొమ్మనహాళ్, కణేకల్, లింగదహాళ్, డి.హీరేహాళ్ మండలాల్లో పంట సాగు చేసిన రైతులు ఎరువుల ధరలు పెరిగాయి. రైతులు పండించిన వరి, మొక్కజొన్న, పంటలకు ఎగుమతి లేకపోవడంతో ధరలు లేక పండించిన పంటలను గృహాలలోనే ఉంచుకున్నామని, కేంద్ర ప్రభుత్వం రైతుల ఎరువులు క్రిమి సంహారక మందులు కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుబుక్కు, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే తప్పా ఎరువులు ఇవ్వరాదని కేంద్ర ప్రభుత్వం హుకుం జారీ చేసిందని వ్యాపారస్తులు అంటున్నారు. ప్రస్తుతం కౌలు రైతులకు పట్టాదారు పాసుబుక్కు లేని కారణంగా అధిక ధరలు చెల్లించి కర్ణాటకలో రసాయన ఎరువులు కొనుగోలుచేసిపంటలు సాగు చేయడం వల్ల భారీగా పెట్టుబడులు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు ఎరువులు రసాయన క్రిమి సంహారక మందులు కేంద్రప్రభుత్వం సబ్సిడితో అందించారని, ప్రస్తుతం వంట గ్యాస్‌పైన, రసాయనిక ఎరువలపైన సబ్సిడినిఎత్తివేయడంతో రైతులకు భారంగామారిందని, కేంద్ర ప్రభుత్వం రైతులకు శాపంగామారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆజాదికా అమృత్ మహోత్సవ్



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

గుమ్మఘట్ట, ఆగస్టు 10 ప్రభాతవార్త : కలుగోడు మహిళా సంఘాల ఆధ్వర్యంలో డిఆర్‌డిఎ-వైకెపి కలుగోడు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జడ్పిహెచ్ఎస్ కలుగోడులో విద్యార్థులకు పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన ముగ్గురికి మొదటి బహుమతి చందన, 2వ బహుమతి మేఘన, 3వ బహుమతి అర్చన బహుమతులు మహిళా గ్రామ సంఘం తరుపున ఇవ్వడం జరిగింది. సిసి హోన్నూరుస్వామి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కూడా దేశభక్తిని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవాలని తెలిపారు. కలుగోడు గ్రామ పంచాయితీ సర్పంచు కవిత మాట్లాడుతూ.. మహిళలందరూ కూడా చైతన్యవంతులు కావాలని తెలియజేశారు. జడ్పిహెచ్ఎస్ కమిటీ చైర్మన్ జి.మల్లికార్జున మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఎలు మల్లికార్జున, ఆదిలక్ష్మి, మోహన్, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

విధులు సక్రమంగ నెరవేరుద్దాం... ప్రత్యేకాధికారి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

డి.హిరేహాళ్ ఆగస్టు 10 ప్రభాతవార్త : మండల స్థాయి అధికారులందరం కలిసి కట్టుగా విధులు నెరవెర్తిం చి ప్రజలకు చేరువై సమస్యలు పరిష్కరిద్దామని డి.హిరేహాళ్ ప్రత్యేకాధికారి స్టాలిన్ పిలుపునిచ్చారు. నూతనంగా ప్రత్యేకాధికారి విధులు చేపట్టిన ఆయన ముందుగా పరిచయ కార్యక్రమం అనంతరం మొటిసారిగా ఎంపీడీఓ భాస్కర్‌బాబు తో బుధవారం మండల కేంద్రమైన డి.హిరేహాళ్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం అయినందున పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పరిశభ్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని ఆటయన సూచించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ ఆరోగ్యశాఖ వైద్యాధికారులు ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రజలను సీజనల్ వాధ్యల పట్ల చైతన్యవంతులనుచేసి వేలాధి రూపాయల వైద్యఖర్చులు నివారించి ప్రజలకు వైద్య సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఎవరి విధులనువారు బాధ్యతగా నెరవెర్తించి ప్రజలకు అందుబాటులో ఉంటు ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కరించి సచివాలయ సేవలు అందరికి అందేలా జాగ్రత్త పాటించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిమ్మప్ప, వైద్యాధికారి మన్సూర్‌ఆలిఖాన్, ఆర్‌డబ్ల్యూ జేఈ హరికృష్ణ, ఉపాధి హామీ పథకం ఏపిఓ ఓబులప్ప, హెల్త్ సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఐసిడీసీ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్

సమావేశంలో సిఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త : పట్టణంలో బుధవారం కేంద్ర పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవిఆర్ స్కూల్‌కు చెందిన స్కౌట్స్, గైడ్స్ నగరేశ్వరాలయం నుండి కోట వరకు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంగ్లేయుల సమాధుల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అనంతరం జరిగిన సమావేశంలో అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని పాటించాలని తద్వారా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత ఆరోగ్య భద్రత సమకూరుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన నేపథ్యంలో ఆయన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్ సూర్యనారాయణరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ జిల్లా అధికారి బాలకృష్ణారెడ్డి, గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కరచౌదరి, ఎవిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ జానీ, ఎన్‌జిఓ మాజీ అధ్యక్షులు మల్లికార్జున, లయన్స్‌క్లబ్ ఫాస్ట్‌గవర్నర్ విరూపాక్షిరెడ్డి, కోట సిబ్బంది చైతన్య, అమృత్, ఆంజనేయులు, నాగేంద్ర, శ్రీరాములు, పర్విన్, మురళీధర్, నేహాజిలాన్, రాజశేఖర్‌రెడ్డి, రామమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడే యముడై.. ముళ్లపొదల్లో మట్టుబెట్టాడు

-ఎముకలే ఆనవాళ్లుగా మిగిలిన మహిళ శవం ఆచూకి లభ్యం

-హత్యకు గురైన మంజులది సింగిరెడ్డిపల్లే..కట్టుకున్న చీరే కన్నవాళ్లకు ఆచూకి తెలిపింది-బాధిత కుటుంబీకులు, విఆర్ఒ ఫిర్యాదుతో నిందితుల కోసం గోరంట్ల పోలీసుల వేట

ఎముకలే ఆనవాళ్లుగా మిగిలిన మహిళ శవం (ఫైల్‌ఫోటో)

హత్యకు గురైన వడ్డె మంజుల (ఫైల్‌ఫోటో)

గోరంట్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త : పెళ్లి అయిన వివాహితను నిన్ను నేను ప్రేమిస్తున్నానని నమ్మబలికి కొన్ని రోజులు సహజీవనం చేసి అనంతరం ముళ్లపొదల మధ్య ప్రియురాలిని హత్య చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ సంఘటన మండలంలోని బూదిలి పంచాయతీ పరిధిలోని కాగానపల్లి గ్రామ సమీపంలోని అటవీప్రాంతం తరహా ముళ్లపొదల్లో వెలుగుచూసింది. అయితే ఆ మహిళ హత్య గావించబడి దాదాపు 20 రోజులు కావడంతో అఖరికి ఎముకలు, కట్టుకున్న చీర తప్పా పోలీసులకు ఎటివంటి అనవాళ్లు లభించలేదు. అయితే మృతురాలు కట్టుకున్న చీరే కన్నవాళ్లకు ఆచూకి తెలిపినట్లు అయింది. సంఘటనలో మండలంలోని సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డె మంజులగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై విఆర్ఒతో పాటు మృతురాలి అన్న శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం వేట ప్రారంభిచారు. బాధితుల కటుంబీకుల వివరాల మేరకు మృతురాలి వడ్డె మంజులకు గత కొన్నేళ్ల క్రితం రొద్దం మండలానికి చెందిన రాజేష్ అనే వ్యక్తితో వివాహమైంది. పది సంవత్సరాల క్రింత భర్త నుండి మంజుల విడిపోయి గోరంట్లలో తన తల్లిదండ్రుల వద్ద వుండేదన్నారు. అయితే తండ్రి వెంకటరామప్ప, తల్లి లక్ష్మమ్మ వద్ద ఆమెతో పాటు కుమారుడు సాయిచరణ్ నివాసం వుంటూ తండ్రితో పాటు కుటుంబజీవనం నిమిత్తం ఇటుకల తయారీ పనికి వెళుతుండేవారని తల్లి లక్ష్మమ్మ తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇదే మండలంలోని మరో వ్యక్తితో దగ్గర పరిచయాలు అయ్యాయని ఆమె వ్యక్తితో కొంతకాలం మంజుల సజావుగా వున్నప్పటికి ఆమె వద్ద వున్న డబ్బును అతను రోజురోజు ఖర్చు చేస్తుండడంతో విసుగు చెందిన మృతురాలు గత మూడు నెలలుగా ఆ వ్యక్తికి దూరంగా వుంటున్నట్లు తెలిపారు. అయితే ఈ నేపథ్యంలో 20 రోజుల క్రితం ఆ వ్యక్తి మరోమారు వచ్చి మంజులతో ఫోన్‌ద్వారా మాట్లాడుతూ నీవు నా వెంట వస్తే గతంలో నీవద్ద తీసుకున్న డబ్బు ఇస్తానని మాయమాటలు చెప్పి మోటర్‌సైకిల్‌లో తీసుకెళ్లాడు. ఆ రోజు నుండి గత రెండు రోజుల వర కు ఆమె ఆచూకి లేకుండా పోయిందని లక్ష్మమ్మ తెలిపారు. అయితే కాగానపల్లి సమీపంలో ముళ్లపొదల మధ్య ఎముకలే మిగిలిన శవం వద్ద లభించిన చ

03ATP10.qxd:03ATP10.qxd 01/01/01 6:59 AM Page 1

బకాయి వేతనాలు, హెల్త్ అలవెన్స్, సరేండర్ లీవు వెంటనే చెల్లించాలి - మున్సిపల్ కార్మికుల ధర్నా

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, మలేరియా, కోవిడ్ కార్మికుల సమస్యల మీద నగర కార్య దర్శి లక్ష్మినారాయణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ టౌన్ కమిటీ నగర అధ్యక్ష కార్యదర్శిలు వెంకట నారాయణ, బాబు న్యూటౌన్ నగర కమిటీ అధ్యక్షులు గురురాజా, నగర అధ్య క్షులు ఏటిఎం నాగరాజు హాజరై మాట్లాడుతూ.. కార్మికులకు గత కొన్ని నెలలుగా బకాయి వేతనాలు, హెల్త్ అలవెన్స్, సరేండర్ లీవులు వెంటనే చెల్లించాలని, అదే విధంగా చనిపోయిన కార్మికుల, ఆరోగ్య కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని పంపిన ఫైల్ గత కొన్ని నెలలుగా ఎపికోస్ లో ఆగిపోయిందని దాన్ని వెంటనే పరిశీలించి కార్మికులకు ఉపాధి కల్పించాలని, కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం, పాలకవర్గం, అధికారులు వెం టనే స్పందించి పరిష్కారం చేయాలని కోరారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఇన్‌ఛార్జ్ ఎం హెచ్ఓ సంఘం శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు బండారు ఎరిస్వామి, కోశాధికారి తిరుమలేసు, సహాయ కార్యదర్శి బత్తల ఆదినారాయణ, సలహాదారు శేషేంధ్రకుమార్, రాష్ట్ర, నగర మహిళా కన్వీనర్లు లక్ష్మిదేవి, మంత్రి వరలక్ష్మి, కమిటీ సభ్యులు నాగేంద్ర మంజుళ, కిరణ్, నాగభూషణ, గీతమ్మ, ఎం.ఆది, జయరాం, నారాయణస్వామి, ఇమాంబి, రవి, రేణుక, శివప్రభాకర్, ఇతర సంఘాల నాయకులు ముత్తు, రాజు, వెంకటేష్ మద్దతు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పెండింగ్ బకాయిలపై ఎస్‌టియు ధర్నా విజయవంతం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపుర కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రా ష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయు అనంతపుర జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. గత సంవత్సరం కాలంగా 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు రావాల్సిన భవిష్యనిధి రుణాలు, జీవిత భీమా చెల్లింపులు సంపాదిత సెలవు నగదీకరణ బిల్లులు, కరువు భత్యం బకాయిలు మెడికల్ బిల్లులు పెండింగ్ జాతీయ విద్యా విధానం పేరుతో 3, 4, 5 తరగతుల విలీనాన్ని విరమించి జీవో నెంబర్ 117, 128లను రద్దు చేయాలని పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డిటిఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు జి.సూర్యుడు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు కృష్ణమూర్తి రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజినేయులు, నాగరాజు, ఫణిభూషణ్, జిల్లా అసోషియేషన్ అధ్యక్షులు రంగనాథ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్, నాగభూషణ చలపతి, మల్లికార్జున, మురళీకృష్ణ, శి వ చంద్రప్రసాద్ పెద్దన్న, నాగలింగయ్య చాంద్‌బాషా, తిప్పేస్వామి, చంద్రా యుడు, వేణుగోపాల్, కిషోర్ హనుమంతప్ప డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌టియు నాయకులు

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌టియు నాయకులు

మాజీ రాష్ట్రపతి వివి గిరికి ఘన నివాళులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు బుధవారం దివంగత మాజీ రాష్ట్రపతి వివి. గిరి(వరాహగిరి వెంకటగిరి) జయంతి కార్యక్రమం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, హనుమంతు(ఏఆర్) ముఖ్య అతిథులుగా పాల్గొని వివి.గిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రపతిగా ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, తేజ్‌పాల్, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివిగిరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు

పైప్‌లైన్ మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టిన అధికారులు

పామిడి,

ఆగస్టు 10 ప్రభాతవార్త

పట్టణంలో ధ్వంసమైన త్రాగు నీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులకు బుధవారం గ్రామపం చాయతీ సిబ్బంది శ్రీకారం చు టారు. గత రెండ్రోజుల క్రితం వెలుగు కార్యాలయం సమీపంలో త్రాగునీటి పైప్‌లైన్ ధ్వంసం కాగా పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరా నిలిచి పోయిన విషయం తెలిసిందే. స్థానిక వైసీ పీ నాయకులు ఆసిఫ్ విషయాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దృష్టి తీసుకెళ్ళగట స్పందించిన ఆయన వెంటనే ధ్వంసమైన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించి నిలిచి పోయిన త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో వైసీపీ నాయకులు ఆసిఫ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పైప్‌లైన్ మరమ్మత్తు పనులను చేయగా ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ పరిశీలించారు. ఇదిలా వుం డగా అంబే ద్కర్ కాలనీలో పారిశుద్ధ్య నిర్మూలన పనులను చేయించిన ఈఓ ఆర్‌డి శశికళ ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని కోరారు.

పైప్‌లైన్ మరమ్మత్తు పనులను చేస్తున్న దృశ్యం

టిడిపి ముంతా ఎరిస్వామి కుటుంబానికి అండగా ఉంటుంది - రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బుధవారం తెలుగు దేశం పార్టీ కార్య కర్త ముంతా ఎరిస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న రా ష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీని వాసులు ఎరిస్వామి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ వారి కుటుంబానికి అండగాఉంటుందని, నిబద్ధత క్రమశిక్షణ గల కార్యకర్తను తెలుగు దేశం పార్టీ కోల్పోయిందని, ఎరిస్వామి సేవలను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సి.వెంకటేషులు, మాజీ సర్పంచు ముంతా రమాదేవి, ముంతా వెంకటేష్, ముంతా గంగరాజు, ముంతానారాయణ, దాసరి గంగాధర్, శ్రీనివాసులు గౌడ్, దేరంగుల శంకరయ్య, బెస్త నారాయణస్వామి, ఆదినారాయణ, కాయల సురేష్, బండి వెంకట నారాయణ, మసూ ద్‌వలి, మొండెం ఎరిస్వామి, బెస్త కిష్ణమూర్తి, రవి, నరేష్, ముని, మహ్మద్‌గౌస్, బాబావలి, కాయల నారాయణస్వామి, అంక న్న, విజయ్, శివ, మహ్మద్, ఓబులేసు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న దండు శ్రీనివాసులు

మంత్రిని కలిసిన అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాల ప్రసాద్‌రావుని తన నివాసంలో అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం (ఎఐఎస్‌సిఎస్‌టిడబ్ల్యూఎ) తరుపున వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా.మనవల ఆంజినేయులు జాతీయ ఉపాధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు విజయనగరం జిల్లా అధ్యక్షు లు ఆడపాక సూరిబాబు తదితరులు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళిత గిరిజ నుల భూములను అగ్రవర్ణాలకు చెందినటువంటి వారు దౌర్జన్యంగా ఆక్రమి ంచుకుని యదేచ్ఛగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇంకా రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల రెవెన్యూ సమస్యలపైన నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని అధికారులు ఎస్సీ, ఎస్టీ సమస్యలు పరిష్కరించేందుకు చొరవచూపాలని నిరుపేదలైన రైతులకు ఇంటి స్థలం మూడెకరాల వ్యవసాయం చేసుకోవడానికి వ్యవసాయ భూమి ఇచ్చేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రితో మాట్లాడుతున్న అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం నేతలు

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. దివాకర్‌రెడ్డి జమ్మల మడుగు ప్రభుత్వ కళా శాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ అనంతపురం ఆర్ట్స్ కళాశాలకు బదిలీపై వచ్చా రు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అధ్యపకేతర సిబ్బంది, విద్యా ర్థినీ, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి తనతవంతు కృషి చేస్తాన్నారు.

పీర్ల స్వాములకు వెండి గొడుగు బహుకరన - జడ్పిటిసి కంచి రెడ్డి సుధ

శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామంలో పీర్ల స్వా ములకు బుధవారం జడ్పిటిసి కంచి రెడ్డి సుధ 20 వేలు విలువ చేసే వెండ ిగొడుగును పీర్ల స్వాములకు బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో కంచి రెడ్డి భాస్కర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పీర్ల స్వామికి వెండి గొడుగు తీసుకెళ్తున్న జడ్పిటిసి కంచి రెడ్డి సుధ

సినీ రంగంలో శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృత్ మహోత్సవాల సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, అనంతపురం జిల్లా నెహ్రూ యువకేంద్రం సౌజ న్యంతో అనంతపుర ఫిల్మ్ సొసై టీ సహాయ సహకారాలతో చిత్ర నిర్మాత, దర్శకుడు యస్.రషీద్ బాషా ఆధ్వర్యంలో యాక్టింగ్, యాంకరింగ్, డబ్బింగ్, షార్ట్ ఫిల్మ్ మేకింగ్ తదితర అంశాలపై శిక్షణా తరగతులను ఆగస్టు 12 నుంచి 14వ తేది వరకు నిర్వహిస్తున్నారు. 12వ తేది యాక్టింగ్, యాంకరింగ్, డబ్బింగ్ శిక్షణ, 13వ తేది యూట్యూబ్ ఛానెల్ నిర్వహణ, ఆదాయ మార్గాలు శిక్షణ, 14న ఆడియన్స్ (టెలివిజన్, యూ ట్యూబ్ నిర్వహకులు,షార్ట్‌ఫిల్మ్ మేకర్స్) శిక్షణలో పాల్గొన్న వాళ్లకు షార్ట్ టైం ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఇతర వివరాలకు 7288022467, 9676350681లో సంప్రదించాలని తెలిపారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న సినీ బృందం

సినీ నటుడు మహేష్ పుట్టిన రోజు సందర్భంగా నిత్యావసర సరుకులు, అన్నదానం

అనంతపురం (కలెక్టరేట్), ఆగస్టు 10 ప్రభాతవార్త

స్థానిక లక్ష్మినగర్‌లో ఉన్నటువంటి రెయిన్‌బో చిన్నపిల్లల ఆశ్రమంలో సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను వారి అభిమాని వలిబాషా, వారి మిత్ర బృందం జీలు, హుదా, నసీర , ముజ, అక్రమ్ తదితరులు అందరూ కలిసి ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా రులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా పిల్లలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. తమ రెయిన్‌బో చిల్డ్రన్స్ హోం కు నిత్యావసర సరుకులు అందించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చిన దాతలకు, ట్రస్టు సభ్యులకు పిల్లలు, హోం నిర్వహకులు సద్దాం బాషా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు లాల్‌బాషా, దాత వలి బాషా, వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులను అందజేస్తున్న దృశ్యం

గంటికోట నిర్వాసితుల రుణం తీర్చుకోవాలి : ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

యూత్‌ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎస్.గైబువల్లి స్థానిక కొండాపురంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులకు, సచివాలయాల ఉద్యోగులను, పట్టభద్రులను కలిసి రాబోయే పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకుమొదటిప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పట్టభద్రుల సమస్యలను శాసనమండలి సాక్షిగా గళమెత్తి పోరాడి సమస్యల పరిష్కార దిశగా నిచేస్తానని అందరికీ అందుబా టులో ఉంటానని తెలిపారు. తను కొండాపురంలోనే పుట్టి పెరిగానని, గండికోట జలాశయంలో భూములు ఇల్లు పోగొట్టుకుని ముఖ్య మంత్రి నియోజకవర్గం పులివెందులకు నీళ్లు ఇచ్చిన మనసున్న మారాజులు గడికోట నిర్వాసితులు అని తెలిపారు.

కొడిమి జర్నలిస్టు కాలనీ అభివృద్ధికి సహకారం అందిస్తా

- రూ.1.10కోట్లతో రోడ్డు పనులకు భూమి పూజ - జర్నలిస్టు కాలనీ అభివృద్ధి మచ్చా రామలింగారెడ్డి కృషి అభినందనీయం - రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తాం - పంచాయితీ రాజ్ ఎస్సీ భాగ్యరాజ్

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో మొట్టమొదటి జర్నలిస్టు కాలనీ కొడిమి జర్నలిస్టు కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని పంచా యితీరాజ్ శాఖ ఎస్సీ భాగరాజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయంకొడిమి జర్నలిస్టు కాలనీలో రాచానపల్లి నుంచి నేరుగా జర్నలిస్టు కాలనీకి తారు రోడ్డు, సిమెంటు రోడ్డు పనులకుపంచాయితీ రాజ్‌శాఖ ఎస్సీ భాగ్యరాజ్, ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి, తహశీల్దారు శ్రీధర్‌మూర్తి, పంచాయితీరాజ్ శాఖ డీఈ రసూల్, శ్రీనివాస్‌రెడ్డి, విజయరాజు, వెంకటేశ్వర్లు, కొడిమి పంచా యితీ సెక్రెటరీ రామకృష్ణ, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పంచాయితీ రాజ్ శాఖ ఎస్సీ భాగ్యరాజ్ మాట్లా డుతూ.. జర్నలిస్టు కాలనీకి 1 కోటి 10 లక్షల రూపాయలను పంచాయితీ రాజ్ శాఖ నిధులు విడుదల చేసిందన్నారు. కొడిమి జర్నలిస్టు కాలనీలో సిమెంట్ రోడ్లు, రాచనపల్లి నుంచి జర్నలిస్టు కాలనీకి తారు రోడ్డుని మంజూరు చేయడం జరిగిందని, రెండు నెలల్లోపు కొడిమి జర్నలిస్టు కాల నీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని భాగ్యరాజ్ అన్నారు. మచ్చా రామలి ంగారెడ్డి మాట్లాడుతూ.. రాప్తాడు శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ కోనా శశిధర్, కొడిమి జర్నలిస్టు కాలనీకి ఒక కోటి 10 లక్షలు రూపాయలను మంజూరు చేసినందుకు వర్కింగ్ జర్నలిస్టులు తరుపున వారికి అభినందనలు తెలుపు తున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో కొడిమి జర్నలిస్టు కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలుతో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతో ముం దుకు పోతామని తెలిపారు. భూమి పూజ అనంతరం భాగ్యరాజ్ క్రికెట్ అకా డమీలో కొద్దిసేపు క్రికెట్ ఆడి జర్నలసిస్టులను ఉత్సాహ పరిచారు. అనంతరం పంచాయితీరాజ్ ఎస్సీ భాగ్యరాజ్, డిఇ రసూల్, శ్రీనివాస్‌రెడ్డి ఇతర అధికారులను జర్నలిస్టు డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొడిమి సర్పంచు సుబ్బిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పవన్, విఆర్ఓ రమేష్, సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజేంద్ర, రాజారాం, హనుమంత్‌రెడ్డి, మల్లికార్జున, ప్రసాద్, చలపతి, జానీ, దాదు, ఉపేంద్ర, దామోదర్, ప్రకాష్, రంగనాథ్, శ్రీకాంత్, సాయి, తేజ, శేఖర్, అమరేశ్వర్‌లు పెద్ద ఎత్తున ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎస్సీ భాగ్యరాజ్ తదితరులు

వివి గిరి సేవలు నేటి యువతకు ఆదర్శం

- దేశానికి రాష్ట్రపతిగా, కార్మిక ఉద్యమానికి విశేష సేవలు

అనంతపురం (కలెక్టరేట్), ఆగస్టు 10 ప్రభాతవార్త

మన దేశానికి రాష్ట్రపతిగా, కార్మిక ఉద్యమానికి విశేషమైన సేవలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ వివి. గిరి నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక డిఆర్‌డి ఏ కార్యాలయంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ ఉత్సవాలలో భాగంగా మన దేశ నికి రాష్ట్రపతిగా, కార్మిక ఉద్య మానికి విశేషమైన సేవలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు కీ.శే.వివి .గిరి జన్మదినం పురస్కరి ంచుకుని ఆయన చిత్రపటానికి డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, ఆన్‌సెటిసిఇఓ కేశవనా యుడు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి తదితరులు పుష్పాలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివి గిరిగా ప్రసి ద్ధుడైన వరాహగిరి వెంకటగిరి (ఆగస్టు 10-1894) మద్రాసు ప్రెసిడెన్సీలోని గంజాం జిల్లాకు చెందిన బెర్హంపూర్ పట్టణంలోని ఒక తెలుగు కుటుంబంలో జన్మించారన్నారు. 1913లో ఈయన యూనివర్సిటీ కళాశాల డబ్లిన్‌లో న్యాయశాస్త్రం అభ్యసించడానికి వెళ్లారని, కానీ ఐర్లాండ్‌లో సీన్‌ఫెన్ ఉద్యమ ములో పాల్గొని దేశ బహిష్కరణకు గురయ్యారని అన్నారు. ఈ ఉద్యమ కాలంలోనే ఈయనకు ఈమోన్ డి వలేరా, మైఖేల్ కోలిన్స్, పాట్రిక్ పియర్స్, డెస్మండ్ ఫిట్జెరాల్డ్, ఈయోన్ మెక్‌నీల్, జేమ్స్ కాన్నలీ తదితర లతో సన్నిహితము ఏర్పడిందన్నారు. భారతదేశము తిరిగి వచ్చిన తర్వాత క్రియాశీ లముగా కార్మిక ఉద్యమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఓ రమేష్‌బాబు, పురావస్తు శాఖ ఏడి రజిత, డీఆర్‌డీఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివిగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీ కాశీవిశ్వేశరస్వామి దేవాలయం ముఖద్వారం ప్రారంభం

శ్రీ కాశీవిశ్వేశరస్వామి ప్రదాన ముఖద్వారం

ముఖద్వారంను ప్రారంబిస్తున్న శ్రీ జగద్గురు కరిబసవ రాజేంద్ర పీఠాధిపతి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ముసలమ్మకట్ట వద్ద వెలసిన శ్రీ కాశీవిశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశరస్వామి దేవాలయం ముఖద్వారంను బుధవారం ముఖ్యఅతిథులుగా శ్రీ జగద్గురు కరిబసవ రాజేంద్ర పీఠాధిపతి,శ్రీ కాశీ విశ్వేశరస్వామి దేవాలయం ప్రధానస్వామి శ్రీ అన్నామలై స్వామిజి పాల్గొని ప్రారంమించారు. ఈ సందర్భంగ ముఖద్వారం నకు తెల్లవారుజామున 5 గంటలకు బ్రహ్మూర్తం నందు వేదపండితులు గణపతి పూజ,గంగ పూజ ,కళశపూజ నిర్వహించారు.అనంతరం గణపతి హోమం,రుద్రహోమం ముగిసిన తరువాత 10-30 నిమిషాలకు దేవాలయం ముఖద్వారాన్ని ప్రారంబించారు.వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ప్రదాన స్వామిజి అన్నామలై తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముసలమ్మ దేవాలయం అర్చకులు సుశీలమ్మ శివాలయం అర్చకులు మణిస్వామి,రమణ,పెద్దయ్య,అమ్మవారిస్వామి ,శీనా, శివ భక్తులు సచిన్, సుబ్బు, హరి, ఉదయ్, కొండ, అప్పి, వేణ,బూసి, లక్ష్మినారాయణ.రగు తదితిరులు పాల్గొన్నారు.

వి,ఆర్,ఎ,ల సమస్యల పరిష్కారంకై కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా

ఆత్మకూరు,

ఆగష్టు 10 ప్రభాతవార్త

తహశీల్దార్ కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న వి,ఆర్,ఏ,ల న్యాయ మైన డిమాండ్లు పరిష్కారం కోరుతూ 11వ తేదిన కలెక్టర్ కార్యలయం వద్ద ధర్నా చేప్పట్టుతున్నట్లు తెలుపుతూ సీనియర్ అసిస్టెంట్ మధు సూదన్‌రెడ్డికి బుధవారం ఆత్మకూరు మండలంలోని వి,ఆర్,ఏలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఏలు మాట్లా డుతూ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిన మేరకు,మా ప్రధాన డిమాండ్లు సాధన కొరకు గురువారం నాడు కలెక్టర్ కార్యలయం వద్ద ధర్నా నిర్వహిస్తు న్నామన్నారు. విఆర్‌ఏ,లకు డి,ఏ,రికవరీ జీ,ఓ,ను ఉపసంహరించుకోవాలని,రికవరీ చేసిన డి,ఏ,ను విఆర్‌ఏ,ల ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు తక్షణమే వేతనాలు పెంచాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వి,ఆర్,ఏ,లుగా గుర్తించాలని, ఖాళీగా ఉన్న నైటువాచ్ మెన్,అటెండర్ పోస్టులను తక్షణమే గ్రామ రెవిన్యూ సహాయకులచేత భర్తీ చేయించాలని కోరుతూ ధర్నాకు వెళ్లుతు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఏలు వై,సర్దానప్ప,టి, శ్రీకాంత్,ఈ, సర్దాని, రామాంజినేయులు, పి.యాలేరు సార్దానప్ప,తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న విఆర్‌ఏ,లు

26, 32 డివిజన్లలో బాదుడే బాదుడు కార్యక్రమం

బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశానుసారం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిపిలుపు మేరకు విద్యుత్ చార్జీలు, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బుధవారం 26, 32, డివిజన్లలో బాదుడే బాదుడు నిరసన కార్యక్రమం జరిగింది. కాపున తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు అనుబంధ కమిటీలు మాజీ కార్పోరేటర్లు తెలుగు మహిళలు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శిలు పాల్గొన్నారు.

విద్యుత్ చట్ట బిల్లు కార్పొరేట్ల మేలుకే !

విద్యుత్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలి

బిల్లు జీవో కాపీలను దహనం చేసిన రైతు సంఘం

రాప్తాడు, ఆగస్టు 10 ప్రభాతవార్త

కార్పొరేట్ల సంస్థలకు మేలు చేసేందుకే విద్యుత్ చట్ట సవరణ బిల్లును హడావుడిగా కేంద్ర ప్రభుత్వం పార్లమెం టులో ప్రవేశపెట్టిందని ఏపి రైతు సంఘం జిల్

06ATP10.qxd:06ATP10.qxd 01/01/01 6:49 AM Page 1

సచివాలయ సేవలను వాయిదా వేయకుండా పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

బుక్కపట్నం రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త

సచివాయాల ద్వారా అందించే సేవల పట్ల ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, అన్ని రకాల సేవలను వాయిదా వేయకుండా సత్వరపరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సచివాయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని బుచ్చయ్యగారిపల్లి గ్రామ సచివాలయం, రైతు భరోసాకేంద్రాలను, బుక్కపట్నం-2 సచివాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రకాల సేవలను ప్రజలకు ఉత్తమంగా అందించాలని, తద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలన్నారు. సచివాలయ పరిధిలోని పాఠశాలలను నిత్యం తనిఖీ చేయాలని, అక్కడి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు పోస్టర్లు చూపించి గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేలా ప్రోత్సహిం చాలన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలని, ప్రభుత్వ పథకాలకు సంబంధిం చిన అన్ని రకాల పోస్టర్లను సచివాయలంలో ప్రదర్శనకు ఉంచాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి రోజూ బయోమెట్రిక్ అటెం డెన్స్ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని, ఆయా గ్రామ సచివాలయంలో ప్రజా సమస్యల నివేదిక, సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, తది తర రిజిస్టర్లు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది విధుల యందు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలతో మమేకమై వారికి నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో బుక్కపట్నం తహశీల్దార్ నటరాజ్, ఎం పిడిఓ, అగ్రికల్చర్ సతీష్‌బాబు, సిచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

డిఇఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్.జె.డి

కొత్తచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త

జిల్లా విద్యా కార్యాలయంను బుధవారం కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని జిల్లా విద్యా అధికారి కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌జెడి వెంకటకృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో తొలుత సమావేశం నిర్వహించి వారి పనితీరు, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గాంధీనగర్ పాఠశాలల్లో గల ఎంఆర్‌సి సెంటర్, పాఠశాలలో జరిగ టినటువంటి నాడు నేడు పనుల తీరు, తరగతి గదులను, ఉపా ధ్యాయుల బోధనా ప్రక్రియను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ, జగనన్న విద్యాకానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, యూని ఫాంలు, షూలు, బ్యాగులు, అందరికీ అందాయా లేదా? విద్యాబోధనలు ఎలా చేస్తున్నారు అన్న విషయాలను అడిగి తెలుసుకు న్నారు.

అనంతరం పాఠశాలలో జరిగిన టువంటి నాడు నేడు పనులను పరిశీలించి ఇప్పటి వరకు జలశుద్ధి యంత్రాలను ఉప యోగంలోకి లేకుండా ఎందుకు భద్రపరిచారని ఎంఇఓను ప్రశ్నిం చారు. తరు వాతర మండల విద్యాశాఖ అధికారులతో జగనన్న విద్యాకానుక కింద మండ లానికి రావాల్సిన జగనన్న విద్యాకానుక కిట్లు, మండలంలోని అన్ని పాఠ శాలలకు ఏ లోటూ లేకుండా వచ్చాయా? లేదా? ఏమైనా లోటు పాట్లు ఉన్నాయా? అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన డిఇఓ కార్యాలయంలో కార్యా లయ సిబ్బంది ఆయనను పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. నూతన కార్యాలయంలో ఏవైనా లోటుపట్లు ఉన్నాయా? వారి యొక్క విధివిధానాలు సక్రమంగా నిర్వహి స్తున్నారా? హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం ఎనుములపల్లి ఉన్నత పాశాలను సందర్శించి ఉపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి పలు సూచనలు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెంచాలని, ఉపాధ్యా యులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకటరమణ నాయక్, గాంధీ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి

ఎనుములపల్లి పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఆర్.జె.డి

నాగోన పల్లిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం

అమరాపురం, ఆగస్టు 10 (ప్రభాతవార్త)

మండల పరిధిలో నాగోనాపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్య క్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళినిరంగేడౌడ , స్థానిక సర్పంచ్ గిరిజమ్మ సదానందగౌడ్, జెడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తి, ఎంపీపీ వీరన్న, వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, లతితమ్మ, ఎంపీటీసీ నారాయణగౌడ్, అధికారులు ఎంపీడీవో మునిస్వామి, తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏవో మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైస్ జగన్ అందిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను వివరించారు. జగన్ ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన సమస్యలను గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. సమస్యల పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో కుంచిడి కార్పొరేషన్ డైరెక్టర్ వీరకేత రాయ, స్థానిక వైకాపా నాయకులు త్రిలోక్‌నాథ్, ప్రసాద్, రాజప్ప, తిప్పేస్వామి, ఎంపీ టీసీ హనుమంతరాయ పాల్గొన్నారు.

నాగోనా పల్లిలో గడపగడలో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యం

కష్ట కాలంలోనూ మానవత్వం చూపడం అభినందనీయం
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

మరణానంతరం వ్యక్తితోపాటు నేత్రాలను పూడ్చి పెట్టడం లేదా కాల్చడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని దానికిబదులు ఆ నేత్రాలు దానం చేస్తే మరొక ఇద్దరి జీవితంలో వెలుగు నింపడమే కాకుండా రెండు కుటుంబాల సంతోషాన్ని నింపవచ్చని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయిట్రస్టు ఆధ్వర్యంలోనేత్రదానం చేసినటువంటి గంపిరెడ్డి కుటుంబ సభ్యులకు స్థానిక ప్రభుత్వ ఆసుప్తరిలో మార్చురీ వద్ద ప్రశంసాపత్రాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో నేత్రదానంపై వివిధ రకాల అపోహాలు ఉన్నాయని ఆ అపోహలను పారద్రోలి వారిని చైతన్య పరచాల్సిన అవసరం స్వచ్ఛంద సంస్థల మీద ఉందని, మరణాంతరం కూడా మనం జీవించే అవకాశం ఈ నేత్రదానం వల్ల కలుగుతుందని ఆయన తెలిపారు. బ్రహ్మణపల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన గంపి రెడ్డి అతి చిన్న వయస్సులోనే చనిపోవడం బాధాకరం అని ఇటువంటి కష్టకాలంలో కూడా వారి కుటుంబ సభ్యులు సాయిట్రస్టు అడిగిన వెంటనే స్పందించి నేత్రదానం చేయడం అభినందనీయమని వారి దాతృత్వానికి తను నసమస్కరిస్తున్నానని ఆయన తెలిపారు. సాయి సంస్థ అధ్యక్షులు విజయ సాయి కుమార్ మాట్లాడుతూ.. కూడేరు మండల బ్రహ్మణపల్లికి చెందినటువంటి ద్విచక్ర వాహనంలో వెళ్తుం డగా వెనుక నుంచి వేగంగా వస్తున్నటువంటి కారు ఢీ కొనడంతో గాయాల పాలయ్యాడు. అతనిని మెరుగైన చికిత్స అందించాలని వారి కుటుంబ సభ్యులు అనంతపురం తలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందగా సాయిట్రస్టుకు అతని తండ్రి తన కుమారుని నేత్రాలను దానం చేయుటకు అంగీకరించగా సాయి ట్రస్టు సభ్యులు ఎల్‌వి.ప్రాస ఆస్పమాలిక్ అసిస్టెంట్ రాఘవేంద్ర మృతుని రెండు నేత్రాలు సేకరించారని ఆయన తెలిపారు. గత నెలలో దాదాపు 6 మందిని చైతన్య పరిచి వారిని నేత్రదానానికి ఒప్పించి ఎల్‌వి.ప్రసాద్ ఆసుపత్రికి పంపిచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయిట్రస్టు సభ్యులు నారాయణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

తన కుమారుడి నేత్రాలనుదానం చేస్తున్న దృశ్యం

సెక్యురిటీ విషయంలో పయ్యావుల కేశవ్ సంచలన ఆరోపణలు
- తన భద్రతకు భంగం వాటిల్లేలా ప్రభుత్వం కావాలని వ్యవహరిస్తోంది
- ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

నా సెక్యురిటీ విషయంలో ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు. కీలక విషయాలను ప్రస్తావిస్తున్నానని నన్ను టార్గెట్ చేశారు. నా సెక్యురిటీకి ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఓ అధికారి నాకు ముందుగానే చెప్పారు. కేసులు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. నా గన్‌మెన్లు హైదరాబాద్‌లో ఉండకూడదంటూ మూడు నెలల నుంచి విచిత్ర వాదన లేవనెత్తారు. పొరుగు రాష్ట్రాలకు గన్‌మెన్లను ఇచ్చేదే లేదని చెబుతున్నారు.

వైసీపీ నేతలు హైదరాబాద్‌లో గన్‌మెన్లతో ఉంటున్నారంటే దానికి సమాధానం లేదు. గన్‌లైసెన్స్‌కు ఆల్ ఇండియా పర్మిట్ క ఆవాలంటే నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో పెట్టారు. గన్‌మెన్లను ఇతర రాష్ట్రాలకు వద్దంటున్నారు. గన్‌లైసెన్సు ఇవ్వడం లేదు. గన్‌మెన్లను మార్చారు. నక్సలైట్లతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబం మాది. నా నియోజకవర లో మాజీ మిలిటెంట్ల కదలికలు పెరిగాయి. పోలీస్ ఇన్ఫార్మర్లుగా పనిచేసిన మాజీ నక్సలైట్లు మా నియోజకవర్గంలో తిరుగుతున్నారు. నేను వెలుగులోకి తెస్తున్న విషయాలు, రాసి న లేఖలు ప్రభుత్వా న్ని ఇబబ ంది పెడుతున్నాయే నా..? పోరాటాల్లో పుట్టి పెరిగిన వాడిని బెదిరిం పులకు భయప డను. సెక్యురిటీని పెంచాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌ను అడిగిన మర్నాడే నా గన్‌మె న్లను మార్చారు. చంద్రబా బు ఢిల్లీ వెళ్తే తాడేపల్లిలో ప్రకంపనలు పుట్టాయి. ఢిల్లీఓ చంద్రబాబుకు మంచి రిసీవింగ్ వచ్చింది. చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై వైసీపీకి ఉలుకెందుకు..?

ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

3వ రోడ్డులోని అసేన్ హుసేన్ జలధి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు లక్ష్మినారాయణ, శ్రీధర్, మధు, మియా సాబ్, బాబా ఫకృద్దీన్, శశిదీప్, శీనా, రఫి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో నూతన ఇళ్లతో కళకళలాడాలి
- రాప్తాడు హౌసింగ్ కాలనీలో జగనన్న ఇల్లు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ

రాప్తాడు, ఆగస్టు 10 (ప్రభాతవార్త)

రాప్తాడు హౌసింగ్ కాలనీలో నూతనంగా నిర్మించిన జగననన ఇంఇని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ప్రారంభించారు. జగనన్న కాలనీలు నిర్మాణాలు పూర్తి చేఉకుని నూతన ఇళ్లతో కలకళలడాలని ఆకాంక్షించారు. బుధవారం రాప్తాడు హౌసింగ్ లే అవుట్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాప్తాడు వంటి పట్టణ ప్రాంతంలో త్వరగా ఇల్లు కట్టుకోవడం పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. నూతనంగా నిర్మించిన ఇళ్లకు విద్యుత్ సరఫరా నీటి సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని విద్యుత్‌శాఖ , ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల అధికారులను ఆదేసించారు. మౌళిక వసతు లు పెరిగితే నిర్మాణాలు మరింత వేగవంతం అవుతాయన్నారు. లేఅవుట్ సందర్శన అనంతరం స్థానిక సచివాలయాన్ని సందర్శిం చారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ నాయక్, ఎంపీడీవో సాల్మన్ రాజు, ఈఓ ఆర్డీ మాధవి, పాలొన్నారు.

నూతన ఇల్లును ప్రారంభిస్తున్న కలెక్టర్

వివిధ జిల్లాల పోలీసు అధికారులతో డిఐజి ఎం.రవిప్రకాష్ జూమ్ సమావేశం

అనంతపురం క్రైం, ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల పోలీసు అధికారులతో బుధవారం అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ రేంజ్ కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రేవ్ కేసులను సమీక్షించారు. శ్రీసత్యసాయి జిల్లాలో భాగంగా గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, ధర్మవరం అర్బన్, నల్లమాడ, పుట్టపర్తి రూరల్, కియా, హిందూపురం 1 టౌన్, 2 టౌన్, పెనుకొండ, సోమందేపల్లి, కదిరిటౌన్, కదిరి రూరల్, హిందూపురంరూరల్ యుపిఎస్ పోలీసుస్టేషన్ పరిధులలో గతంలో జరిగిన గ్రేవ్ థెఫ్ట్ అండ్ రాబరీ, తదితర కేసులను సమీక్షించారు. కేసుల ఛేదింపునకు అవసరమైన మెళుకువలను సూచించారు. ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసులకు పరిష్కారంచూపాలని, అందరూ సమిష్టిగా శ్రమించి పురోగతి సాధించాలని, డిఎస్పీలు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, శ్రీసత్య సాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్, చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి, నాలుగు జిల్లాల అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐ లు ఆయా పోలీసు కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అల్లా కృపతో హజ్ యాత్ర విజయవంతం కావడం సంతోషదాయకం
- నగర మేయర్ వసీం

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త

అల్లా కృపతోనే హజ్ యాత్ర విజయవంతంగా ముగిం చుకుని రావడం సంతోషదాయకమని నగర మేయర్ మహ్మద్ వసీం సలీమ్ తెలిపారు. నగరం నుంచి హజ్ యాత్రకు వెళ్లి యాత్రికులు తిరిగి వస్తున్న నేపథ్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. నగర శివారులోని జియా ఉల్ ఉలూమ్ మదరస హాఫీజ్ సిద్దిక్ సాహెబ్ హజ్ యాత్ర విజయవంతంగా చేసుకుని అనంత నగరానికి చేరుకోవడంతో ఆయనకు కలిసి ఘనంగా సత్కరిం చారు. సర్వ మానవాళి శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు ఆచరిం చాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మైనార్టీ విభాగం అధ్యయన కమిటీ సభ్యులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పోరేటర్ సైఫుల్లా బేగ్, మెహ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మదరసాలు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఏర్పాటుకు అనుమతులు ఇప్పించండి : నగర మేయర్‌ను కోరిన మదరస సభ్యులు

మదరసాలు త్వరలో ఆంగ్ల మాధ్యమ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో పాఠశాలకు సంబంధించిన అనుమతులను త్వరితగతిన అందించడం నగర మేయర్ మహ్మద్ వసీం సలీమ్ ముప్తి అబ్దుల్ అజీజ్, ఉర్దూ ఉపాధ్యాయుడు అబ్దుల్ జబ్బార్, మౌలానా షాకీర్లు కోరారు. పాఠశాల ఏర్పాటుకు సంబంధించి అనుమతులను త్వరితగతిన అందించే ఏర్పాటుల చేస్తామని నగర మేయర్ వారికి హామీ ఇచ్చారు.

మేయర్‌తో మాట్లాడుతున్న మదరసా సభ్యులు

అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
- గడపగడపలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, ఆగష్టు 10, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వారి గడప వద్దకే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లిందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొ న్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 27, 28 వార్డులలో సింహా కోట, బాలాజీ కాలనీ, నల్లగుట్టవీధి, జెండా మాను ప్రాంతాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తూ వారికి సంక్షేమ పథకాలను గడచిన మూడు సంవత్సరాల కాలంగా తమ ప్రభుత్వ అందిస్తోం దన్నారు. జగనన్న పాలనలో కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధి దారునికి సచివాలయ సిబ్బంది, వాలంటరీ వ్యవస్థ ద్వారా వారి ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నామన్నారు. వార్డుల్లో ఇనుప విద్యుత్ స్థంబాలు ఉన్నాయని వర్షం వచ్చిన సమయంలో విద్యుత్ షాక్ గురౌవుతున్నామని వార్డులోని ప్రజలు ఎమ్మెలే దృష్టికి తీసుకురాగా తక్షణం సిమెంట్ స్థంబాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. డ్రైనేజిలో పూడిక తీయకపోవడం వల్ల వర్షం వచ్చిన సమయంలో ఇళ్లలోకి నీరు ప్రవహిస్తుందని ప్రజలు తెలుపడంతో వెంటనే శానిటరీ ఇన్స్పెక్టర్‌కు పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. పరిష్కారం అయ్యే చిన్న చిన్న సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని ఇప్పటి వరకూ ప్రభుత్వం అందిం చిన పథకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పరికినజిమున్ని సాసా దిక్, వైస్ చైర్మెన్ రాజశేఖ ర్‌రెడ్డి, కౌన్సిలర్లు దాదాపీర్, ఇస్మాయిల్, జిలాన్., ఆయల కమిటీ చైర్మెన్ గోపాలక్రిష్ణ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

డ్రైనేజిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రతి ఇంటి ముంగిట సిసి రోడ్లు ఏర్పాటు చేస్తాం
- ప్రతి కాలనీలో మౌలిక వసతులు పెంపొందిస్తాం - ప్రజా సంక్షేమమే సీఎం జగన్ సంకల్పం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త

నగరంలోని అన్ని డివిజన్లలో ప్రతి ఇంటి ముంగిట సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 2వ డివిజన్‌లో బుధవారం స్థానిక కార్పోరేటర్ నాగమునితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా స్థానికులకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో అత్యధికంగా డ్రైనేజీలు,రోడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండవ డివిజన్‌పరిధిలో పేదలు అత్యధికంగా నివశిస్తున్నారని, స్థానికులు తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కేటాయిస్తున్నారన్నారు. ఆ నిధులకు అదనంగా ఎమ్మెల్యే గ్రాంట్ నగర పాలక సంస్థ నిధులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇప్పటికే నగరం లోనిప్రధాన రహదారుల అభివృద్ధి దాదాపు పూర్తి చేశామని, అంతర్గత రహదారుల అభివృద్ధికై ప్రణాళికలు రూపొందించామన్నారు. రోడ్ల తోపాటు డ్రైనేజీలను కూడా ఒకేసారి ఏర్పాటు చేస్తామన్నారు. దశల వారీగా డివిజన్లలో అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. గడ పగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఏ ఇంటికి వెళ్లినా వేలాది రూపాయల నుంచి లక్షలాది రూ పాయలు సాయం అందడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. సంక్షేమ పథకాలతోపాటు ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులుచదవాలన్న ఆకాంక్షతో విద్యకు బడ్జెట్‌లో అత్య ధికప్రాధా న్యత ఇస్తున్నారని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చది వించుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం దాదా పు 1 గంటల వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత పాల్గొని దాదాపు 580 లబ్దిదారులను నేరుగా కలుసు కోవడం విశేషం. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగ టం విజయభాస్కర్‌రెడ్డిలతోపాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

రాష్ట్రాన్ని దివాళా తీయించిన జగన్ - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ధ్వజం
- రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

నల్లమాడ ఆగస్టు 10 ప్రభాతవార్త,

మూడేళ్ళ పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాల దివాళా తీసారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం టీడీపీ నాయకులు మైలే రామచంద్ర నివాసగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పల్లె రఘునాథరెడ్డి మాట్లాడారు. 25మంది వైపీసీ ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తామని ఎన్నికల ముందు బీరాలు పలికిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 22మంది ఎంపీలను గెలిపించినా కేంద్రం మెడలు వంచలేకపోయారని, కేసులకు బయపడి కేంద్రం వద్ద ప్రత్యేక హోదా ప్రస్థావన తీసుకురాలేకపోతున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు కర్మగారం ప్రైవేటు పరం కావడానికి వైఎస్ జగన్‌దే కీలకపాత్ర అన్నారు. టీడీపీ హాయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అన్నీ వర్గాకు న్యాయం చేసి ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో నామమాత్రంగా డబ్బులు విదిల్చి మద్యం, పన్నుల, నిత్యావసర సరుకుల ధరలు పెంచడం ద్వార ప్రజల నుంచి రెట్టింపు మొత్తం వసూలు చేస్తోందని, సంక్షేమ పథకాల ప్రచారానికి వేలకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామని కార్యకర్తకలకు ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ హాయాంలో పక్కాగృహాలు నిర్మించుకుని నేటికి పూర్తి స్థాయిలో బిల్లులు అందని లబ్దిదారులకు టీడీపీ అధికారంలోకి వచ్చాక 3నెలల్లోనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని పల్లె రఘునాథరెడ్డి తెలియజేశారు. గ్రామాల్లో హౌసింగ్ బిల్లులు రాని వారి జాబితాలను తయారు చేయాలని ఆయన నాయకులకు సూచించారు.

బూతు కమిటీలు ఏర్పాటు ; గ్రామ పంచాయితల వారిగా టీడీపీ బూతు కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పల్లె రఘునాథరెడ్డి ప్రకటి ంచారు. ప్రతి వెయ్యిమంది ఓటర్లకు ఒక బూతు కమిటీ కన్వీనర్‌ను నియమిస్తామని, ఆ కమిటీలో ఆయన కింద మరో 10మంది సభ్యులు ఉంటారన్నారు. ఒక్కొక్క సభ్యుడు పరిధిలో 25 కుటుంబాల చొప్పున ఉంటాయని, ఆ సభ్యుడు ఆ కుటుంబాల కు వాలింటర్‌గా పని చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వారికి వివరిస్తూ టీడీపీ అధికారంలోకి వస్తే వచ్చే మేలును కూడ తెలియపర్చాల్సి ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త, నాయకులు చురుగ్గా పపాల్గొని సభ్యత్వ నమోదును విజయవంతం చ